మిఖేల కరోజీనో

# అలోషియస్ గ్వునెల్లా

ప్రేమను సేవను
ఊరుర వెదజల్లిన ఆదర్శమూర్తి



*Telugu Text*

మూలప్రతి :

Aloysius Guanella
He went about doing good

మూల గ్రంథకర్త :

Sr. Michela Carrozzino, Dsmp

అనువాదము :

Mr. Pachimala Charles, M.A., M.Ed.
Mr. Sarihadu Prem Kumar, M.A., B.Ed.

పర్యవేక్షణ :

Fr. A. John Bosco, Sdc
Fr. P. Joseph Peter, Sdc
Fr. A. Kulandai Samy, Sdc
Fr. A. Kuriakose, Sdc

ప్రకాశకులు :

Centro Studi Guanelliani,
Rome.

మొదటి కూర్పు :

September 8, 2011.

ముద్రణ :

Y. K.Graphics, Eluru,
Cell: 9491170929.

## పరిచయం

ధన్యజీవి అలోషియస్ గ్వునెల్లా (1842 -1915) గారు ఇటలీ దేశంలో 19 డిసెంబర్ 1842లో లొరెంసొ గ్వునెల్లా, మరియ బియాంకి అను పుణ్యదంపతులకు 9వ సంతానంగా జన్మించినారు. వీరు "డాటర్స్ ఆఫ్ సెయింట్ మేరి ఆఫ్ ప్రావిడెన్స్" మరియు "సర్వెంట్స్ ఆఫ్ చారిటీ" అను మిషనరీ సభలను స్థాపించి, దానికి అనుబంధంగా "గ్వునెలియన్స్ కో-ఆపరేటర్స్" ను స్థాపించినారు.

19వ శతాబ్ది అంతంలో మరియు 20వ శతాబ్ది ఆరంభంలో ఇటలీ దేశంలో పారిశ్రామికీకరణకు, పారిశ్రామికాభివృద్ధికి, ముందు దశలో ఉద్భవించిన అనేక రూపాలలో దేశాన్ని వీడించిన పేదరిక నిర్మూలనకు, పేదరికంలో మగ్గిపోతున్న వారికి ఊరట కలిగించుటకు అనేక సేవలు అందించారు.

*1912లో గ్వునెల్లా గారి ప్రతిరూపం*



ఎ. మోంతికోనే, *(A.Monticone)* అనే రోమ్‌లోని ఒక గురువు చెప్పిన మాటల్లో ఇతరుల "కష్టాన్ని ఆయన కష్టంగా భావించి కష్టాల్లో ఉన్న వారిలో ఒకడిగా

వీరు స్థాపించిన సభలు వీరి అడుగుజాడలలో నడుస్తూ ప్రకృతి వైపరిత్యాలు, విధ్వంసాల సమయంలో, బాధితులకు అండగా ఉంటారు.

*"2004 - సునామి" తరువాత ఇండియాలో వీరి సభ సభ్యులు చేసిన సేవలు ప్రసంస నీయమైనవి.*



ఇమిడి పోయి, కష్టాన్ని కలిగించిన అంశాలను మరియు ఆప్రదేశం భౌగోళిక పరిస్థితులను విశదంగా పరిశీలించి పేదరిక నిర్మూలనకు ఆ ప్రణాళికలు సిద్ధంచేసుకుని ఆ ప్రణాళికను మౌనంగా, ఆర్భాటాలు లేకుండా అమలుచేసి తన వంతు బాధ్యతను నిర్వర్తించి పేదలకు సహాయం చేసేవారు.

వీరు సమాజాన్ని చాలా లోతుగా అధ్యయనం చేసి చాలా విశాల ధృక్పదంతో, సమస్యలను మనుష్యులను అర్థం చేసుకునే వారు. కష్టాన్ని చూస్తే వీరి మనసు కరిగిపోయేది. కనీస అవసరాలు తీరని రైతులు, చేతిలో పైసాకూడా లేని వారు, డబ్బు లేక



*అమెరికాలో సేవలందిస్తున్న గ్వనెల్లా మఠకన్యలు.*

*U. S. A*

బడికి వెళ్ళలేని పిల్లలు, నిరాశతో, నిర్జీవంగా మారిన తల్లిదండ్రులు, ఉద్యోగంలేక అపహాస్యానికీ అవమానానికి గురౌతున్న యవ్వనులు, దేశంలోని దౌర్భాగ్యం....ఇవన్నీ వీరిని కలచి వేస్తుండేవి.

గ్వునెల్లా అంటే 'ప్రేమ' అనే పదానికి పర్యాయపదం. ప్రేమకు ప్రతిరూపం వీరు. కష్టం ఏ రూపంలో ఉన్నా, బాధ ఏ రూపంలో ఉన్నా, ఎక్కడ ఉన్నా అక్కడ గ్వునెల్లాగారు ఉంటారు. వారి బాధలలో, కష్టాలలో వారికి ఊరటగా బాసటగా నిలుస్తారు. అనాధలకు అభాగ్యులకు వీరు అండగా నిలిచి వారిని తన ఇంటికి ఆహ్వానించి సేద తీర్చేవారు.

దైవవాక్య పరిపాలనకు నిలువెత్తు నిదర్శనం వీరి జీవితం. తత్వశాస్త్ర ప్రతి పాదనకు వీరి జీవన విధానం ఒక అందమైన ప్రతిబింబం. వీరు చేసే ప్రతి పనిలో ప్రతి సేవా కార్యక్రమంలో దైవ విశ్వాసాన్ని ప్రపంచానికిచాటే వారు. వీరి సేవల ద్వారా జాతి, కుల, మత బేధం లేకుండా బాధా సర్పదుష్టులకు నిరాశా జీవులకు ఊరటను, కలిగించి, కొత్త ఆశను వారిలో చిగురింప జేసేవారు.

జీసస్ టవర్
వట్లూరు.
VATLURU





యేసు తిరుహృదయ దేవాలయం, వట్లూరు.
VATLURU

# 1842 లో

గ్వనెల్లా గారు మనసులో పదిలంగా ముద్రవేసిన వారు పుట్టిన ఊరు లోని రెటిచీ ఆల్ప్సు పర్వతములు.
*RETICHE ALPS*



పోపు గ్రెగోరి XVI
*(1831-1846)*
పుట్టిన రోజు :
*18-09-1765*
సొంత ఊరు :
బెల్లూనో ఇటలీ.
*BELLUNO-ITALY*



వీరు జన్మించిన 1842వ సంవత్సరానికి ప్రపంచ చారిత్రక సంఘటనల దృష్ట్యానూ, ప్రపంచ చరిత్ర పుటలలో నిలచిన వ్యక్తుల ప్రభావం వలననూ, ఎంతో ప్రాముఖ్యత ఉంది. వీరు జన్మించిన ఈ సంవత్సరం వీరిలోని మనిషిని మరియు గురువులను ఎంతో ప్రభావితం చేసిందని చెప్పాలి. 1842లో గ్రెగోరి XVI పాపుగారిగా *(GREGORY POPE, XVI)* ఉన్నారు.


అంతవరకూ సరళీకృత విధానాలతో భ్రష్టు పడిపోయిన కతోలిక మతాన్ని పాపుగారి సార్వభౌమాధికారాన్ని తిరిగి పునరుద్ధరించిన వారిగా గ్రెగోరి పాపుగారు చరిత్రాత్మక వ్యక్తిగా నిలిచారు. 19వ శతాబ్దంలో జరిగిన మార్పులు, కతోలిక మతంలో వచ్చిన పునరుజ్జీవం గ్వనెల్లాగారి, పుట్టుకనే ప్రభావితం చేశాయి అని చెప్పొచ్చు.



సర్వెంట్స్ ఆఫ్ చారిటీ సభ్యుల మొదటి మాటపట్టు *1908.*

వీరు గ్వనెల్లా సభను మొదటిగా అమెరికాలో స్థాపించారు. వీరు మఠకన్యలను అమెరికా పంపకమునుపే వీరే స్వయంగా అమెరికా వెళ్ళి అచటి గురువులతో పరిచయంచేసుకుని, వారి సహాకారం తీసుకుని చికాగోలోని స్కలాబ్రినియన్‌సభ *( SCALABRINIAN)* గురువులతో మంచిసంబంధ బాంధవ్యాలు పెంపొందించుకున్నారు. వీరిసభ మఠకన్యలకు ఈ సహ సంబంధం చాలా ఉపకరించింది.

1842లో ప్రపంచ వ్యవసాయ క్షేత్రంలో పెనుమార్పులు సంభవించి వ్యవసాయాభివృద్ధికి దోహదపడే రసాయనాలు మరియు క్రిమి సంహారక మందులు క్రొత్తగా ఉత్పాదన మొదలై, వ్యవసాయ రంగ దశాదిశలు మార్చేశాయి.



ధన్యజీవి గ్వనెల్లా గారిని ఉత్తేజపరచిన పునీత జోసఫ్ బెనడిక్ట్ కొత్తలింగొ. *St. Joseph Benedict Cottolengo*



పునీత జాన్ బోస్కో గారు

ఈ నూతన వినూత్న వ్యవసాయ విధానాలు వీరిపై చాలా ప్రభావం చూపాయి. వీరు చాలా బురద నేలలను, బీడు నేలలను కూడా ఈ నూతన విధానం ద్వారా సాగులోనికి తెచ్చి ఈ పొలాల చుట్టూ వ్యవసాయ ఆధారిత కుటుంబాలను చేర్చి వారికి ఈ భూములను అప్పగించి వారి ఆర్థిక అభివృద్ధికి మార్గం చూపిన మహోదాత మన ధన్యజీవి గ్వనెల్లా.

దేశం మీద ప్రభావితం చూపుతున్న ఈ సరికొత్త వ్యవసాయ విధానాలను సొంత పాఠశాలల ద్వారా అందరికీ నేర్పి, నిరుద్యోగులైన ఎందరో యువకులకే కాక, వికలాంగులకు కూడా ఉద్యోగాలను లేదా ఏదో ఒక స్వయం సహాయక వృత్తిలో అందించి వారి జీవితాలలో వెలుగును నింపి సొంద్రియాలోని బలోనియా ప్రావిన్స్ లోని గ్రామాలను వ్యవసాయ క్షేత్రాలుగా మార్చిన ఘనత ధన్యజీవి గ్వనెల్లా గారిది.



ఫా. లూయిజీ ఓరియోనె (కుడి) ఫా. అన్నిబాలే ది ఫ్రాంఛియా (1908).

*Don Luigi Orione (right) Fr. Annibale di Francia*

వీరి సమయంలోనే సామాజిక న్యాయం, సమానత్వం మొద లగు అంశాలు దేశాన్ని ప్రభావితం చేస్తున్న దృష్ట్యా జరిగిన, పేద, ధనిక వర్గీకరణలో తేలిన లెక్కలలో ఉన్న నిజాన్ని ఆయన జీర్ణించుకోలేక పోయారు. పేదవారి సంఖ్య అనూహ్యంగ ఉండడంతో ఈ పేదవారి జీవనాభివృద్ధి కొరకు తన జీవితాన్ని అంకితం చేసి,

ఆ పేదవారికి ప్రాధమిక అవసరాలు సమకూర్చడమే ప్రాధమిక ధ్యేయంగా అనేక కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమాలు ఒక మిషనరీగా పట్టుదలతో, దీక్షతో చేసి ఆ దేవ దేవునిపై తన ప్రేమకు ప్రతి రూపంగా ఈ కార్యక్రమాల ఫలం పేదలకు అందించేవారు. ఈ కార్యక్రమాల సఫలం కొరకు మరియ తల్లిని ఎల్లప్పుడు వేడుకొనేవారు.

1842వ సంవత్సరం, ఒక మహోవ్యక్తికి ఎందరో మహా వ్యక్తుల ఆగమనాన్ని, నిష్క్రమణాన్ని చూసింది. జోసఫ్ బెనడెత్తొ, కొత్తలింగో ఈ సంవత్సరంలోనే మరణించి దేశం విచారంలో ఉంటే అలోషియస్ గ్వనెల్లా గారు వారి దు:ఖాన్ని ఓదార్చడానికి జన్మించారు.

ఈ సంఘటనలు ఒక సూర్యస్తమయాన్ని, ఒక సూర్యోదయాన్ని మనకు గుర్తుకు తెస్తాయి. వీరికి తోడుగా ఫా. జాన్ బోస్కో, లూయిజీ ఓరియోని, అనిబాలెనె డిఫ్రాన్సియా ప్రపంచ చరిత్రలో నిలిచిపోతారు. వీరి కలయికలో ఈ క్రింది సూక్తి నిజమైందనే చెప్పాలి.

"ఈ ప్రపంచం ఒక వృత్తం, దేవుడు ఈ వృత్త కేంద్రం, మన జీవనవిధానాలు వ్యాసార్థాలుగా అనుకుంటే దేవుని చేరుకోవాలనే మంచి వారు కేంద్రం వైపుకు పయనిస్తూ ఒకరినొకరు కలుసు కుంటారు. వారు ఒకరినొకరు దగ్గరౌతూ దేవునికీ దగ్గరౌతారు."



గ్వనెల్లా కరుణాలయలో చిన్నారుల ఆనందోత్సవం.



పూజ్యగురువు రెవ. ఫా. జాన్‌బోస్కోగారు ఇండియాలోని మొట్టమొదటి గ్వనెల్లా సభ

# గువ్వనెల్లా గారి తల్లిదండ్రులు




*గ్వునెల్లా గారి తల్లి దండ్రులు గ్వునెల్లా గారి తల్లి మరియ బియాంకి.*
*(MARIA BIANCHI)*
*(1806-1879)*
*తండ్రి లొరెంసొ గ్వునెల్లా.*
*(LORENZO GUANELLA)*
*(1800-1874)*

గ్వునెల్లా గారి తల్లి మరియ బియాంకి (18వ) సంవత్సరంలో, లొరెంసొ గ్వునెల్లా (24వ) సంవత్సరంలో అన్యోన్య దంపతులై తమ జీవితాన్ని ఆదర్శవంతంగా మంచి ఉదాహరణగా జీవించి వారి దాంపత్యానికి చిహ్నంగా నిలిచిన వారి 13మంది పిల్లలను కూడా కథోలిక మత విశ్వాసంలో పెంచి పెద్ద చేశారు. వీరిలో 9వ సంతానం మన అలోషియస్ గ్వునెల్లా. వీరు కంపొడొల్జినో అను జిల్లాలోని ఫ్రాఛీషియో గ్రామం గర్వపడేలా పెరిగిన గ్వునెల్లా డిశంబరు 19న 1842లో జన్మించారు. ఈ ప్రాంతం అంతా 1859 వరకు ఆస్ట్రియా పరిపాలనలో అణగదొక్క బడింది. 1859 వరకు వీరు కొమో లోని గాలీయో కళాశాలలో ప్రాథమిక విద్యనభ్యసించారు. ఫ్రాఛీషియో గ్రామం చుట్టు అద్భుతమైన పర్వతాలు



ప్రాఛీషియో గ్రామ ప్రతిబింబం.
*FRACISCIO*

నెలకొని ఉన్నాయి. ఈ గ్రామానికి, గ్రామంలోని పొలాలకు, పచ్చిక బైళ్ళు గూడా పయనిస్తూ చివరికి కాలువలుగా, జలపాతాలుగా మారి ఈలోయ ప్రాంతాన్నంతా సస్యశ్యామలంగా మరియు సుందరనందనంగా మార్చే నీరు ఈ పర్వతాల మీద ప్రారంభమైంది. ఒకప్పుడు ఈ ప్రాంతమంతా ఒక చిన్న కుగ్రామం. పెద్ద కుటుంబాలకారణంగా జనాభా ఎక్కువై పేదరికం రాజ్యమేలుతున్నా, పుట్టే ప్రతిబిడ్డను వారికి దేవుడిచ్చిన వరంగా హృదయ



పునీత గ్వనెల్ల గారు జన్మించిన గృహం.
*FRACISCIO*

పునీత గ్వనెల్లా గారికి ప్రియమైన వెల్తలీనా పర్వతశ్రేణులు.
*VALTELLINA*



పూర్వకంగా ఆహ్వానించేవారు. పర్వత ప్రాంతం వారికి చాలా సామాన్యంగా జీవించడం, కష్టపడి పనిచేయడం, దేవునిపై విశ్వాసంతో జీవించడం వీరి సాధారణ జీవన విధానం. ఈ పర్వత ప్రాంతాన్ని వారు "పునీతుల నిలయం" అని పిలిచేవారు ఎటుచూసినా దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, సిలువ మార్గ స్థలాలు చెక్క మరియు మెటల్ సిలువలు, మరియమాత స్వరూపాలు - రోడ్డుకు ఇరువైపులా అలంకరించబడి ఉంటాయి. వీరు చేసే పండుగలు అందరికీ గుర్తుండి పోయేవి, మరియు తరువాత తరాలకు ఆదర్శంగా ఇవ్వబడ్డాయి.

కాయకష్టం చేయడం, పేదరికాన్ని కూడా జీవించడం వీరికి అలవాటైపోయింది. వారి జీవనానికి వ్యవసాయం మీద, పశువులు ముఖ్యంగా గొఱ్ఱెల పెంపకం మీద ఆధారపడేవారు. ఆ రాతి ప్రాంతంలో అనువుగా ఉన్న ఏ చిన్న నేల వదల కుండా దున్నేవారు. ఇటలీ, స్విడ్జర్లాండ్‌లను కలిపే రోడ్డు మార్గంలో ఈ గ్రామం ఉండటం వలన రోడ్డు ప్రక్కన చిన్న చిన్న దుకాణాలతో జీవనాన్ని గడిపేవారు. కొంచెం ధైర్యవంతులు గ్రామాన్ని వదిలి

కంపొడొల్జినో విచారణ దేవాలయము.
*CAMPODOLCINO*





అమెరికా దేశాలకు వలస పోవడం కూడా పరిపాటిగా ఉండేది. గ్వనెల్లా గారి కుటుంబం కూడా పేదవారే కాని మిగతా వారి కంటే మెరుగైన పరిస్థితులలో ఉండి వారి కున్న దాన్ని ఇతరులతో పంచుకునే వారు. గ్వనెల్లా గారి తండ్రి లోరెంజో మరియు తాతగారు తోమస్ గారు ఆ ప్రాంతానికి అధికారులుగా ఉండేవారు. అధికారులుగా వారు గ్రామానికి ఎంతో సేవచేసారు. వీరితల్లి మరియ బియాంకీ ఎప్పుడూ ఉత్సాహంగా పిల్లలకు చదువు నేర్పిస్తూ వారిని తీర్చిదిద్దేవారు.

దైవ విశ్వాసాన్ని పంచడంలో ఆమె ఒక సాక్షి. అందుకే గ్వనెల్లా గారి తల్లిదండ్రులను గూర్చి మాట్లాడుతూ "వీరు దేవుని దృష్టిలో పరిశుద్ధులు" అనేవారు. గ్వనెల్లా గారు వారి కుటుంబంతో వారి గ్రామంతో వారి ప్రజలతో మరియు ఆ ఊరి పర్వతాలతో ఎంతో అనుబంధాన్ని పెన వేసుకున్నారు. ఆయన రచనల్లో ఆయన వారి గ్రామానికి ప్రజలకు జరిగిన ఓ ఘోర నష్టాన్ని ప్రస్తావించారు. 1885లో ఆ ఊరికొచ్చిన ఘోరమైన వరదలు ఆ గ్రామాన్ని, ఇళ్ళను నేలకూల్చి, కూలిన


*పునీత గ్వనెల్ల గారు జ్ఞానస్నానం పొందిన జ్ఞానస్నానపు తొట్టె డిసెంబరు 20, 1842.*

*CAMPODOLCINO*



పర్వతచరియల కాణంగా ఎన్నో మానవ ప్రాణాలు కూడా తీసింది. ఇంకా 1908-1915లో ఈ ప్రాంతాన్ని కుదిపేసిన భూకంపం ఈ మనసుని కుదిపేసి నులిమేసాయి. ఈ సంఘటనలు ఇతనికి జీవితాన్ని, కష్టాన్ని ఇంకో కోణంలో చూపించాయి, విశాలధృక్పదాన్ని అలవాటు చేశాయి. కష్టాన్ని కులమత రాగద్వేషాలకు అతీతంగా చూడగల మనస్థత్వం అలవర్చుకున్నాడు.

"రాజకీయాలకు విభేదాలు మామూలేగానీ, జాతీయ విపత్తులు, ప్రకృతి వైపరిత్యాల సమయాలలో మాత్రం ఈ కుల మత వర్గ భేదాలకతీతంగా అందరూ ఏకమౌతారు. చర్చి సభ్యులు కూడా దీనిలో భాగస్థులౌతారు.



గ్వునెల్లా కరుణాలయలోని చిన్నారులతో ఫా. యుబ్రుతో.
*Fr.Umberto Brugnoni , Sdc*

## గురుత్వమునకు దైవ పిలుపు

వీరి తల్లిదండ్రుల మరియు వీరి సోదరి కేథరీన్‌ల ఆదర్శ జీవితాలు వీరిపై ఎంతో ప్రభావం చూపాయి. వీరి సోదరి కేథరీన్‌తో వీరు అన్ని విషయాలు పంచుకునేవారు. గురు జీవితంలో కూడా సోదరి వీరిని ప్రభావితం చేశారు. కానీ ఆమె యవ్వనంలోనే పరిశుద్ధంగానే మరణించారు. అతని కుటుంబ నేపద్యం అతనిపై ఎంతో ప్రభావితం చూపింది. ఇతని దగ్గర కొచ్చిన వారిలో అతిధిని చూడటం, వారిని గౌరవించడం, ఆయన బాగా నేర్చుకున్నాడు. ఆయన స్థాపించిన సభలో కూడా అతిథి ఆదరణ ఒక ముఖ్యమైన సిద్ధాంతంగా ప్రతిపాదించారు. అతిధికి ఆదరణ, ఆప్యాయత, కుటుంబ వాతావరణం ఆయన సభలో పాటించాల్సిన



పునీత గ్వనెల్లా గారి సోదరి కేథరిన్ గారి ముఖచిత్రం.
*CATERINA*



"ప్రాఛీషియో" పునీత గ్వనెల్ల గారు తన సోదరి కేథరినాతో ఇంటిముందు "గంజి" కాస్తున్న దృశ్యం.
*FRACISIO*

“గుల్దెరా” మొదటి దివ్యసత్ర్రసాదం స్వీకరణానంతరం- గ్వనెల్లా గారు ధ్యానించడానికి వెళ్ళిన ప్రధమ స్థలం.
*GUALDERA*



ముఖ్యమైన సిద్ధాంతాలు. కానీ చరిత్రలో వీరి హృదయాన్ని దేవుడు ముట్టిన క్షణము, దేవుడు ఈయనను తన సేవకు పిలుచుకున్న సమయం లిఖించబడలేదు. ఆయన గూర్చి వ్రాసిన వారు కూడా కొన్ని సంఘటనలు ఆధారంగా, ఊహాత్మకంగా కొన్ని సంఘటనలు వ్రాశారే గానీ ఖచ్చితంగా ఏమి వ్రాయలేక పోయారు. అనాధలకు, అభాగ్యులకు తన సేవనందించడం కోసమే తాను “దైవపిలుపు” నందుకుని గురువుగా అభిషేకం పొంది ఉంటారని కొందరి ఊహ. ఎందుకంటే చిన్ననాటి నుండి ఆయన దినచర్య గమనించి పై విషయాన్ని ఊహించి ఉండవచ్చు. ప్రతి రోజూ రాత్రి జపమాల చెప్పకుండా ఆ రాత్రి భోజనం చేసేవారు కాదు. రోజు పేదవారి కోసం వీరి సోదరి కాథరీన్ ‘జావ’ తయారు చేసి పేదవారికి పంచడం; ఒక రోజు ఒక ముసలి వాడు వీరిని చర్చిదగ్గర స్వీట్స్ అడగటం, వీరు ఇవ్వగానే మాయమవ్వడం; ఇతను గొఱ్ఱెలు కాస్తూ ఈ కొండలలో మౌనంగా ధ్యానంలో గడిపిన తీరు; వీరి మేనమామ ఒక గురువు, వారు వీరి గురించి చెప్పిన మాటలు; మొదటి

సత్ప్రసాదము పొందిన రోజునే వీరు ఏసు ప్రభువును అనభవించిన రీతి ఈ కొండలలో, లోయలలో వీరు ధ్యానంలో ఉండగా చూసిన అద్భుతమైన దివ్యమాత రూపం, ఆమె చూపిన పేదవారు, వారికి సేవ చేయమని ఆమె కోరటం, ఈ సంఘటనలలో ఎక్కడ ఆయన దైవ పిలుపును రుచి చూశారో నిర్ణయించడం చాలా కష్టమే.

1854లో 12ఏళ్ళ వయస్సులో సోమాస్కన్ సభవారు నడిపే గాలీయో కళాశాలలో చేరి తరువాత గురువిద్యాలయం (సెమినరీ)లో చేరి 1866 వరకు గురు విద్య నభ్యసించారు. ఇక్కడ వీరి సత్ప్రవర్తన అందరినీ ఆకట్టుకుంది. అక్కడ వీరికి నచ్చని భోజనం పెట్టినా కూడా ఎప్పుడూ బాధపడలేదు. ఎవరినీ ఇబ్బంది పెట్టడం వీరికి నచ్చదు. ఇక్కడ అందరికీ ఆదర్శంగా నిలిచారు.



"గుల్దెరా" లో అలోషియస్ పొందిన దివ్యమాత దర్శనం.
*GUALDERA*



"కొమో" గాలియో కళాశాల ముఖద్వారం.
*COMO*



"కొమో"
పునీత గ్వనెల్లా
మొదటిగా గాలియో
కళాశాలలో
అడుగుపెట్టిన ప్రదేశం.
*COMO*

మోక్షరోహణ
దేవాలయము పునీత
గ్వనెల్లా గారి ప్రథమ
కృతజ్ఞతా దివ్యబలిపూజ
సమర్పించిన
దేవాలయము.
*PROSTO*



ఇక్కడ ఆయనకు నచ్చనిది ఒక్కటే కఠినమైన డిసిప్లైన్. ఏ పని చేయాలన్నా అదుపులు, అడ్డంకులు – సేవకి కూడా.

అందుకే వీరు లీడర్‌గా ఎన్నికయిన తరువాత కొత్త వారికి ఈ డిసిప్లేనులో కొంత సడలింపును ఇచ్చారు. కానీ అవి యుద్ధం అప్పటికే మొదలైన రోజులు కావడంతో ఇంకా అణచివేత ఎక్కువగా ఉండేది. వీరి సెమినరీని ఒక మిలటరీ ఆసుపత్రిగా మార్చి గాయపడిన సైనికులకు వైద్య సేవలకు ఉపయోగించారు. (1859) చివరికి సన్ ఫెర్మో అని పిలువబడే యుద్ధంలో (ఆస్ట్రీయాతో) గారీబాల్డి విజయం సాధించాడు.

విద్యార్థి దశనుండి వీరు చాలా కష్టపడేవారు –మిగిలిన వారికంటే అన్నింటిలో ముఖ్యంగా సత్ప్రవర్తనలనో, చరిత్ర మరియు భౌగోళిక శాస్త్రములలో తన ప్రజ్ఞను నిరూపించుకున్నారు. వీరు వ్రాసిన పుస్తకాలలో, చరిత్రలో తన ప్రజ్ఞను చూపుతూ చరిత్రలోని అనేక సంఘటనలు –(ఆదాము నుండి భక్తినాథ పాపుగారు IX లియో XII పాపుగార్ల వరకు వారి రచనల్లో పొందుపరిచారు. సెమినరీలో ఉండగానే పేదలపై దయ, సేవాతత్పరత, తన మనస్సులో పెరుగుతూ ఉంది. సెమినరీలో తన తోటి విద్యార్థి అంటువ్యాధితో బాధపడుతుంటే, అంటువ్యాది అయినప్పటికీ తను ఆ విద్యార్థికి రాత్రి పగలు తల్లిదండ్రుల కంటే ఎక్కువగా సేవ చేసిన సంఘటన అందరికీ ఆదర్శం. సేవా కార్యక్రమాలతో పాటు వేద ప్రచారం అంటే మక్కువ పెరిగింది. వేద ప్రచారం కొరకు విదేశాలకు పంపమని తనను తానే

అర్పించుకున్నారు. అప్పటి పరిస్థితుల్లో భారతదేశంలో సువార్త సేవ అభివృద్ధి చేయడానికి తనకి తానుగానే వెళ్ళడానికి ఆయన అంగీకరించగా పై అధికారులు అనుమతించలేదు. ఆ ఆశ ఇప్పటి సభసభ్యుల ద్వారా భారతదేశంలో నెరవేరుతుంది.

గురు విద్యార్థిగా వీరిని ప్రోస్తో డి పియురో తియోలజీ వారు ఇచ్చిన ఉపకార వేతనముపై పంపబడ్డారు. (1865-66). ఇక్కడే ఈయన వేద ప్రచారం ప్రారంభించారు. ఈ ప్రాంతానికి వీరు 20 కి॥మీలు నడిచివెళ్ళి నడిచి వచ్చేవారు. రాత్రి తిరిగి వచ్చే సమయానికి బాగా ఆలస్యం అయితే కుటంబ సభ్యులను నిద్రలేపడు ఇష్టం లేక గడ్డివాములో పడుకొనే వారు.



గ్వనెల్లా నందనవనంలో వికసించిన పుష్పాలు.



వట్లూరు విచారణ విశ్వాసులతో సిలువ ప్రదక్షణ నిర్వహిస్తున్న గురువులు.

VATLURU

## కొండలలో లోయలలో వేద ప్రచారకుడుగా..

మత ప్రచారంలో నేను రగులుతున్న అగ్ని ఖడ్గంలా ఉండాలి. ఇదే ధన్యజీవి గ్వనెల్లా గారి ఆశయం, నిర్ణయం. మే, 26, 1866లో, ఇంకా పదిమంది సహవిద్యార్థులతో కలసి కొమో లో బిషప్ బెర్నార్డినో మరియా ఫ్రాస్కోలా గారిచే గురుత్వ పట్టాభిషేకం పొందారు. ఈ బిషప్ గారు నాజీలతో వ్యతిరేకించడం వలన ఇంటిలోనే బందీగా ఉండగా ఈ పది మందిని వారి ప్రత్యేక ప్రార్థనా మందిరంలో గురు పట్టాభిషేకం ఇచ్చారు. మే 31న (1966లో) యేసు దివ్య శరీర రక్తముల పండుగ మహోత్సవ సందర్భములో పునీత మరియ అసుంత అను దేవాలయములో, ప్రోస్తోలో, మొదటి దివ్యబలి పూజ సమర్పించారు. ప్రేమ-సేవ-విద్య అనే అంశాలకు ప్రాముఖ్యత నిస్తూ వీరి గురుసేవ సాగించారు.



"ప్రోస్తో" ఆసుంత దేవాలయ దృశ్యం.
*PROSTO*



సవోన్యో దృశ్యం. *SAVOGNO*

వీరి పరిచర్యలో అధిక భాగం జబ్బుపడిన వారికి, పేదవారికి ఆశ్రయం ఆదరణ ఇవ్వడంలోను, యవ్వనస్తులకు, పేదలకు రాత్రి పూట చదువు చెప్పడంలోనూ గడిపేవారు. వీరి సేవ ఆ విచారణ గురువుకే కాదు ఆ ఊరి అధికారులకు చాలా ఇబ్బంది కరంగా ఉండేది.

ఆ ఊరి అధికారులు 1872లో ప్రత్యక్షంగా వీరి సేవలను వ్యతిరేకించారు. ఈయన వ్రాసిన పుస్తకంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సరళీకృత విధానాల వల్ల మతానికి, మత కట్టుబాట్లకు జరుగుతున్న నష్టాన్ని గూర్చి వ్రాశారు. వీరి మొదటి వేదవ్యాపక పరిచర్య చాలా ఖఠినంగా ఉండేది.

1867-1875 మధ్య, సముద్ర తీరానికి 1000 మీటర్ల ఎత్తున పర్వతంపైనున్న సోవోన్యో గ్రామంలో 400 మంది గ్రామస్థులకు వేద బోధనకు పూనుకుని రోజూ 3000 అడుగులు కొండపైకి ఎక్కి రాళ్ల గుండా, రప్పలగూండా ప్రయాణం చేసేవారు. ఈ ఏడేండ్ల కష్ట జీవితంలో మనం వీరి బహుముఖ

గురుశ్రీ గురువుగా గ్వునెల్లా *1866.*



ప్రజ్ఞ చూసి సామాజిక పునీతులు అనే మాట గుర్తొస్తుంది. వీరు ఆ సమాజంలో పరివారితో పనివాడిగా కలిసిపోయి గుడికట్టడంలో చుట్టూ గోడకట్టడంలో పనిచేశారు. విద్యా ప్రాముఖ్యత ఎపుడు మరిచేవారు కాదు. విచారణ గురు నిలయాన్ని మార్పులుచేసి దానిలోని తరగతి గదులు నిర్మించి విద్యనందించే వారు ఉపాధ్యాయుడు బాధ్యతాయు తమైన పౌరులను తయారు చేస్తారని, విశ్వాసంతో నిండిన క్రైస్తవ యువకులను తర్ఫీదు ఇస్తాడని వీరి ప్రగాఢ నమ్మకం. ఆశయాలను మంచి ధృక్పదాలతో నిండిన జ్ఞానంతో ఉండే విద్యను పిల్లలకు ఇవ్వాలని వీరి ఉద్దేశ్యం.

విద్యాలయం విద్యార్థులలో జ్ఞానంతోబాటు ఆశయాలను, ధృక్పదాలను ఏర్పరచాలని వీరి ఉద్దేశ్యం. "మంచి సమాజానికి మంచి విద్యాలయాలే పునాదులు" అంటారు గ్వనెల్లాగారు "ఒక విద్యాలయాన్ని నాకివ్వండి మీకు తిరిగి మీరు కోరుకుంటున్న మంచి విద్యావంతమైన సమాజాన్ని



*"సవోన్యో" ఫా. అలోసియస్ గారు తరగతి గదిగా మార్చిన ప్రధమ నివాస విచారణ నిలయం.*
*SAVOGNO*

అందిస్తాను. విద్యాలయం సమాజానికి ఆయువు లాంటిది. విద్యాలయాలలో పిల్లలకు విద్యనందించడమే కాదు, రాత్రి పూటల్లో శెలవు దినాల్లో, పెద్దలకు పాఠాలు చేప్పేవారు. ఆనాడు అందుబాటులో ఉన్న ప్రభుత్వ విద్యాలయాలను, వారి పుస్తకాలను వారిసంస్థలను కేథలిక్ దేవాలయాలతో, కేథలిక్ పుస్తకాలతో, కేథలిక్ సంస్థలతో మార్పు చేయాలని వీరి ఆశ, విద్యతో బాటు సావోన్యోలోని ప్రజల ఆరోగ్యం గూర్చి కూడా ఎన్నో జాగ్రత్తలు తీసుకునే వారు. కొత్త నూతిని తవ్వించి మంచినీటిని అందించారు. ఒక కొత్త సమాధులు తోట ఏర్పాటు చేసి వారి పరిశుభ్రత ఆరోగ్యం కొరకు కొన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. సామూహిక బావి వద్ద బట్టలుతికే ఆడవారు ఎండలోను చలిలోను పడే కష్టాన్ని గుర్తించి వారి కోసం ఆ ప్రాంతంలో నీడకోసం దాని మీద కప్పును నిర్మించారు.



"సవోన్యో"
సవోన్యో ప్రజలకు గ్వునెల్లా గారు మొదట నిర్మించిన బట్టలు శుభ్రపరచుకునె - కుగృహం.
*SAVOGNO*

ఆయన గురువుగా చేయాల్సి ప్రార్థనలన్నీ ఊరి మధ్య చేసేవాడు, కానీ ఎప్పుడూ చర్చి ప్రాంగణానికే అంకిత మయ్యేవాడు కాదు. అందరినీ పలకరించడం, అనారోగ్యంలో ఉన్న వారిని దర్శించడం, బాధలలో ఉన్న వారిని ఓదార్చడం, మైళ్ళదూరం నడచి గొఱ్ఱెలు కాస్తున్న గొఱ్ఱెల కాపరులను దర్శించి వారి బాధలు, కష్టాలు విచారించి వారికి ఊరట కలిగించే వాక్య బోధన చేసేవారు. పేదవారితో తాను ఒకడిగా జీవించడానికి ప్రయత్నించేవాడు. "పనిచేయడం సంపాదించడం కూడా మన బాధ్యత" అని పేద వారికి చెప్పేవాడు. సోమరితనాన్ని ఖండించేవాడు. కష్టపడే పేదలకు అండగా నిల్చేవాడు. కష్టపడలేని శక్తి హీనులకు తోడుగా ఉండేవాడు. ఒక తల్లి లేని అభ్యాగ్యురాలైన కుంటి అమ్మాయిని హాస్టల్‌కు పంపకుండా వీరే స్వయంగా సాకి తరువాత ఆమెను వేరే తల్లిదండ్రుల సంరక్షణలో అప్పగించారు.

పర్వతాలలో ప్రచారకుడు" అని పిలువబడే వీరు ఈ గ్రామం నుండి ఎందరో యువకులను మేత్రాసనమునకు, డాన్ బోస్కో సభకు గురు విద్యార్థులుగా సేవకు పంపాడు. ఊరిలో ప్రతి మలుపులో దైవ ప్రతిమలను ఏర్పాటు చేశారు. ఈ రాతి విగ్రహాలు కూడా మనిషిలో విశ్వాసాన్ని బలపరుస్తాయని వీరి నమ్మకం.

## డాన్ బోస్కో గారి సహచర్యంలో గువ్వనెల్లా..

స్లోవోస్యోలో అందరూ గ్వ్వనెల్లా గారిని మెచ్చుకొనే వారు –పేద వారందరూ వీరిని ఆరాధించేవారు.

ఆయన ఎంత సేవ చేసినా ఆయనకి సంతృప్తిలేదు. ఒక విచారణ పరిధి ఆయనకు చాలా చిన్నదిగా అనిపించేది. ఇంకా ఏదో చేయాలనే తపన ఆయనను తొలచి వేసేది. ఇతర విచారణలకు కూడా తన సేవ విస్తరించాలని ఇతర విచారణ గురువులకు విజ్ఞప్తి చేసి విఫలమై డాన్‌బోస్కో గారి విద్యాలయాల కార్యకలాపాలలోను,వారి సేవా కార్యక్రమాలలోను తన కాలాన్ని వెచ్చించి సేవనందించారు. డాన్ బోస్కో సంస్థ తరపున కోమో (వారి విచారణ) లో కూడా డాన్ బోస్కో సేవలు, విద్యాలయం ప్రారంభించేందుకు ప్రభుత్వం ద్వారా ప్రయత్నించినా ఫలితం లేక పోయింది. ప్రభుత్వ విధానాలు మారిపోయినందువల్ల ఇది సాధ్యం కాలేదు. మిషనరీలకు ప్రభుత్వ ప్రోత్సాహం తగ్గిపోయింది.

దీనివల్లే ఆయన డాన్ బోస్కోగారి సభలోనే వీరి సేవలను కొనసాగించారు. ఇది వీరి మేత్రాణులకు నచ్చలేదు. అయినా వీరు మారలేదు. ఈ సంఘటనల ద్వారా బలమైన, వ్యక్తిత్వం, చెక్కు చెదరని, తాను పుట్టిన పర్వతంలాగా విశాలమైన, ఘనమైన వీరి మూర్తితత్వం మనకు బహిర్గతమౌతుంది. వీరి విచారణను ఫా.మైఖేల్ సాలా గారికి

డాన్ బోస్కో *(1815 – 1888)* “సలేషియన్స్” మరియు “డాటర్స్ ఆఫ్ మేరీ హెల్ప్ ఆఫ్ క్రిష్టియన్స్” అనే రెండు సభల నిర్మాత.....వీరు *1934*వ భక్తినాథ పాపుగారిచే పునీత పట్టం పొందారు.



అప్పగించి విచారణను వదిలి వచ్చేశారు. వీరి తండ్రి లోరెంజో గారు చనిపోయిన సంవత్సరానికి జనవరి 24న వీరు విచారణను వదిలి ప్రయాణం ప్రారంభించారు. గమ్యం తేలని ఈ ప్రయాణం వీరు జీవితంలో పెను మార్పులు తీసుకొచ్చాయి. డాన్ బోస్కోగారు వీరి కోసం ఎదురు చూస్తున్నారు.

వీరిని దక్షిణ అమెరికాకు ఆహ్వానించారు. వీరిరువురూ కలసి అర్జెంటీనాలో ఒక క్రొత్త అధ్యాయం ప్రారంభించాలని వీరి ఆశ.

1875 సెప్టెంబర్ 25న వీరు జాన్‌బోస్కోగారి సభలో తాత్కాలిక మాటపట్టుతీసుకుని ఆ సభకు అంకిత మయ్యారు. పోర్టానువోవా లోని ఓరటోరియో సన్ లుయిజి అనే ప్రార్థనా కేంద్రానికి డైరెక్టర్‌గా పనిచేస్తూ ఎంతో మంది సామాన్య క్రైస్తవులతో సహచర్యం చేస్తూ మిలటరీలో పదవీ విరమణ పొందిన వారిని సామాన్య బోధకులుగా



తూరిన్‌లో సహాయమాత బృహత్ దేవాలయం.
*TURIN*



"మొన్‌దోవి"లోని త్రిత్వేక సర్వేశ్వరుని విచారణ దేవాలయం.
*MONDOVI*

దేవుని పరిచర్యకు ఎన్నుకొని తర్ఫీదు ఇచ్చారు. ఈ కార్యక్రమాలు వీరికి ఎంతో సంతృప్తినిచ్చేవి. ఈ కార్యక్రమాలు వారికి తరువాత దేశంలో వీరి సభకు ఎంతగానో ఉపయోగించారు. సామాన్య మానవులతో సహజీవనం సభకు ఎంత ముఖ్యమో అతనికి బాగా అర్థం అయింది ఇక్కడే. తదుపరి సంవత్సరం వీటి ట్రినిత డి మోండోవిలో ఒక విద్యాలయం ప్రారంభించడానికి పంపబడ్డారు. అక్కడ ఉన్న గురువులతో, బిషప్ ప్లాచిడో పోజ్జీతో చాలా సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకున్నారు. వీరి రోసా గోవోన్



ఫా. అలోషియస్ బోధనా విధానంలో ప్రావీణ్యత పట్టాపొందిన కళాశాల.
*"ROSA GOVONE"*

"మొన్‌దోవి"లోని త్రిత్వేక సర్వేశ్వరుని రైల్వేస్టేషన్.
*MONDOVI*




లో ఉపాధ్యాయశిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తిచేసి 1877లో ఉపాధ్యాయ (బోధన) పట్టా కూడా తీసుకున్నారు.

వీరు చేసిన ఎన్నో రచనలు కూడా ఎన్నో ప్రచురితమై ఎందరినో ప్రభావితం చేశాయి. జాన్ బోస్కో సభలో ముఖ్యుడుగా వీరి సభ పెద్దల సమావేశాలలో ఎన్నో ముఖ్య నిర్ణయాలు తీసుకోవడంలో భాగస్థుడయ్యారు. ఈ నిర్ణయాలు తరువాత దశలో వీరి సభకు మార్గదర్శకాలయ్యాయి.



"చిలీ"లోని గ్వనెలియన్ మఠ కన్యలు.
*CHILE*

## వీరి నివాస స్థలం

జాన్‌బోస్కో సభలో వీరికి ప్రముఖస్థానం ఇవ్వబడింది మరియు వీరికి ముఖ్యమైన కార్యక్రమాలు అప్పగించేవారు వాటిని వీరు సమర్ధవంతంగా నిర్వర్తించేవారు. కానీ ఎక్కడో వీరికి ఇంకా అసంతృప్తి.... ఈ కార్యక్రమాలు వీరి భావాలను పూర్తిగా వ్యక్తీకరించడంలేదని, వీరి అభిప్రాయం.

"అనాధలను అభాగ్యులను ఆదుకోవాలనే" కుతలింగో గారి ఆదర్శం మరియు "అందరికీ విద్యాబోధన" అన్న జాన్‌బోస్కోగారి ఆదర్శం - రెండూ, వీరిని బాగా ప్రభావితం చేశాయి.

ఆనాటి సమకాలీన రాజకీయ, సాంఘిక, విధానాలను వ్యతిరేకించి చర్చియొక్క, పాపుగారి సార్వభౌమాధికారాన్ని పూర్తిస్థాయిలో బలపరిచిన



త్రవోనా అద్భుత గ్రామ దృశ్యం.
*TRAONA*



“త్రవోనా”లో ఫా. అలోషియస్ గారి నివాస గది.
*TRAONA*

కాలంలో వీరు జాన్‌బోస్కోగారి వద్ద సన్నిహితంగా ఉండి, వీరి సభలో క్రియాశీలక పాత్రపోషించి ఎన్నో విషయాలను నేర్చుకున్నారు. ఈ తర్ఫీదు వీరు భవిష్యత్తులో ప్రారంభించబోయే సభ నిర్వహణలో దీనజనోద్ధరణలో ఎంతో దోహదం చేసింది.

వీరు డాన్‌బోస్కో సభలో ఉండగా నేర్చిన అనుభవాలను “ తనను ఇంకా ఎక్కువగా తన సేవకు ఉపయోగించుకోవడానికి దేవుడిచ్చిన అవకాశంగా వీరు భావించారు. ఈ అనుభవం వారికి “సిద్ధపాటుగా వర్ణించారు.



త్రవోనా లో గ్వనెల్లాగారు ప్రారంభించిన మధ్యతరగతి కాన్వెంట్ స్కూలు.
*TRAONA*

1878 సెప్టెంబర్‌లో బిషప్ పియోత్రో కర్నానా గారు వీరిని తిరిగి మేత్రాసన సేవలోనికి ఆహ్వానించి త్రవోనాలో ఉపవిచారణ గురువుగా నియమించారు. వీరు అదే ఊరిలో బోస్కో గారి సలేషియన్ విధానాలతో స్థాపించిన పాఠశాల రాజకీయ వ్యతిరేకతల వల్లనూ నిధుల కొరత వలననూ మూతబడిపోయింది. వీరిని రాజకీయ కారణాల వల్ల 'ఓల్మో' అనే కొండ ప్రాంతంలో నియమించారు. ఇక్కడ వీరి ఒంటరి జీవన విధానంలో ఎంతో ఆత్మ క్షోభకు గురయ్యారు. ఈ కాలం వీరికి వనవాసం లాంటిది. ఆయన సేవా కార్యక్రమాలు చేసే అవకాశంకూడా లేదు. ఇది వీరి విశ్వాసానికే పరీక్షగా మారింది. అయినా అనుదినం దైవ సాన్నిధ్యంలో గడుపుతూ విశ్వాసాన్ని బలపరుచుకున్నారు. ఒక నిపుణుడైన శిల్పి చేతిలోని ఉలి చెక్కినట్టుగా ఈ కాలంలో వీరు ఒక అందమైన శిల్పంగా మారి పియోనెల్లో లారియో వెళ్ళేందుకు సిద్ధమయ్యారు. ఆయన ఘడియ ఆసన్నమయ్యింది.



"పియనెల్లో లారియో" విచారణ దేవాలయం.
*PIANELLO LARIO*



"పినెల్లో లారియో" గ్రామ దృశ్యం.
*PIANELLO LARIO*

# వీరి సేవకు అంకురార్పణం



"పినెల్లో లారియో" ఫా. కార్లో కొప్పిని గారు నిర్మించిన కరుణాలయం.
*PIANELLO LARIO*

1881 నవంబరులో కొమో నదీ తీరంలో నున్న పియానెల్లో లారియో విచారణ ఖాళీ కావడంతో, ఆ విచారణ గురువుగా కాక సంఘ కాపరిగా మాత్రమే ఉండాలని ఆశపడ్డారు.

నిజానికి అచట పని చేసిన ఫా॥ కార్లో కొప్పినీ చనిపోతే ఈ విచారణ ఖాళీ అయింది. కొప్పినీ గారు అప్పటికే ఇచట "డాటర్స్ ఆఫ్ మేరీ ఇమ్మాక్యులేట్" అనే సంస్థను స్థాపించి అనాధుల కోసం ఒక గృహం నిర్మించి దేవునికి అంకితమయ్యిన నలుగురి యువతులకు ఈ అనాధుల బాధ్యతను అప్పగించారు. మర్సిలీనా బొసత్తా మరియు దీన బొసత్తా (క్లారా) ఎలిజబెత్తా, మరియు మాగ్ధలీనా మినట్టా అనే యువతులు తమను తాము దేవునికి అర్పించుకుని ఆ గృహంలోని అనాధ యువతల కొరకు మరియు ఆ ఊరిలోని జబ్బుపడిన వారి సేవ కొరకు జీవితాన్ని అంకితం చేసుకున్నారు.

మదర్ మర్సిలీనా బొసత్తా సహ -సభ స్థాపకురాలు.




మర్సిలీనా బొసత్తా చాలా ధైర్యంగా, ఎంతో ఉత్సాహంగా నిజాయితీగా ఈ సభను నడిపించి, ఫా|| కొప్పిని గారు చనిపోగానే చాలా తటస్థ స్థితిలో పడ్డారు. కొప్పినిగారు లేక వీరి సభ దశానిర్దేశం కోల్పోయింది. ఫా||గ్వనెల్లా గారి రాక వీరికి ఆనందాన్ని ఇవ్వలేకపోయింది.

గ్వనెల్లా గారు అత్యుత్సాహపరుడని, వీరితో జాగ్రత్తగా ఉండాలని వీరి భావన. కానీ మర్సిలీనా గారు వీరి మనస్సులో దేవుని ప్రేమాగ్నిని గ్రహించి, వీరిని అర్థం చేసుకుని వీరిని అనాధశ్రమానికి ఆహ్వానించి, వారి దశానిర్దేశాలలో సభను నడిపించారు.

ఈ పియోనెల్లో గ్రామం వీరి సేవకు మొదటి మెట్టు. తరువాత కాలంలో వీరు చేపట్టిన కార్యక్రమాలలో వీరికి ఎంత గానో తోడ్పడ్డారు సిస్టర్ క్లారాబొసత్తా. ఈమె స్వతహాగా చాలా బిడియస్తురాలైన, చాలా తెలివైంది. ఈమె గువ్వనెల్లా గారి ఆధ్యాత్మికతను పూర్తిగా పాటించిన యువతి. వీరు 29 ఏళ్ళ వయస్సులోనే చనిపోయారు. వీరిని పోప్ జాన్‌పాల్ II గారు 1991లో ఈ కన్యకు ధన్యజీవి పట్టం ఇచ్చారు.



కోమో యేసుతిరు హృదయ దేవాలయములో ధన్యజీవి సిస్టర్ క్లారబొసత్తా.
*COMO*




*20వ శతాబ్దంలో "కోమో" పట్టణం.*
*COMO*



సరస్సు తీరము నుండి పెనెల్లో లారియో గ్రామ దృశ్యం.

*20వ శతాబ్దం ప్రారంభంలో మిలాన్ దేవాలయం.*
*MILAN*



*మిలాన్ కథడ్రల్ దేవాలయము నందు పునీత గ్వునెల్ల గారి స్వరూపం.*
*MILAN*



ఈ సభ సభ్యురాళ్ళతో వీరు 1886లో పియనెల్లా గ్రామం వదిలి ఈ సభ సభ్యురాళ్ళు కొందరిని తోడు తీసుకుని బయలుదేరారు. ఈ సభ పేరు ఎన్నో మార్చి చివరికి, ఈ సభపేరు డాటర్స్ ఆఫ్ సెయింట్ మేరీ ఆఫ్ప్రావిడెన్స్" గా స్థిరపడింది. తిరిగి వీరు 'కోమో చేరి ఇంతకాలం వ్యతిరేకంగా ఉన్న గవర్నమెంట్ అధికారులను కూడా మార్చి, సేవ కార్యక్రమాల ప్రాముఖ్యతను వారికి అర్థమయ్యేలా శ్రమించి, వారి హృదయాలను జయించారు. బయట ప్రపంచంలో మనుషులపై యుద్ధం జరుగుతుంటే, గ్వునెల్లా గారు ఈ అధికారుల హృదయాలపై యుద్ధం చేసి జయించి వీరి సభను అభివృద్ధి చేశారు.

1890లో వీరు బిషప్ ఆంద్రియా కార్లో ఫెర్రారీ గారి సుపీరియర్‌తో 'మిలాన్' లో పిల్లలకు నర్సరీలు స్థాపించి అభివృద్ధి చేశారు. పేదవారికి ఉచిత విద్య నందించారు.

'పేదలను' కాపాడడవే కాదు, వారిని ఉన్నంతకాలం పోషించి సేవించాలి అని వీరంటారు. ఒకటి తరువాత మరొకటిగా ఇలా విద్యాలయాలు స్థాపిస్తూ పోయి ఇటలీ స్విట్జార్‌లాండ్, అమెరికా దేశాలకు విస్తరించి ఆకాశంలోని చుక్కల్లా లెక్క లేనన్నిగా అభివృద్ధి చెందాయి.



"ప్రవిత్ర స్థల తీర్థయాత్ర" దృశ్యం *1902* గ్వనెల్లా గారు.

కార్డినల్ ఫెర్రారీ గారితో కలసి 1902లో వీరు జెరూసలేంను సందర్శించి, 1908లో వారితో బాటుగా లండన్‌లో జరిగిన సత్ప్రసాద మహాసభకు హాజరైనారు.

ఫెర్రారీగారు వీరిని ఎంతో అభినందించి తరువాత కాలంలో కష్టకాలంలో కూడా ఎంతగానో వీరిని ప్రోత్సహించారు.

వీరు కొమోలో మొట్టమొదటిగా సేవలు ప్రారంభించిన కాలంలో మగవారికోసం కూడా విద్యాలయాలు ప్రారంభించారు. అప్పట్లో పేదరికం యుద్ధం వల్ల అంగవైకల్యం తల్లిదండ్రులు చనిపోయిన యువత ఎక్కువగా ఉండేవారు. దగ్గరలో ఉన్న ఒక ఫ్యాక్టరి యజమానితో మాట్లాడి యువతకు



స్వయం ఉపాధి కోసం పనిచేసే శ్రామికులు.

ఉద్యోగాలు ఏర్పాటు చేసేవారు. ఆడవారికి కూడా ఉద్యోగాలు ఏదైన పని ఏర్పాటు చేసేవారు. పని ఒక ప్రార్థన. పని ద్వారానే మనకు రక్షణ పని మాకు పొట్టకూడా నింపుతుంది. అని పని చేయడం అంటే ప్రార్థన చేసినంత ఏకాగ్రతతతో, దీక్షతో చేయాలని చెప్పేవాడు. కాని పనివారిలో కూడా వర్గాలున్నాయని కొన్ని వర్గాలు చర్చికి, మతానికి వ్యతిరేకమని తెలుసుకున్నాడు. అయిన నిరాశ చెందకూండా వారి ఆర్థిక స్థోమత పెంచేందుకు ప్రయత్నం చేసేవారు. వారిలో మత నియమాలను నీతి నియమాలను పునరుజ్జీవింప చేసేవారు. 1899లో ఫ్యాక్టరీలో పనిచేసే యువతులకు చేయూతనిచ్చేందుకు తన సభలోని మతకన్యలను కూడా పంపి ఊరినుండి దూరంగా ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వారికి ఇంటిని మరపించి ప్రోత్సహించేవారు.




గ్వనెల్లా కరుణాలయలోని చిన్నారులకు నూతవస్త్రాలు ఇస్తున్న పెద్దలు.

## దయాగుణ సంపన్నుడు

కోమో లోని మఠకన్యల గృహంలో మఠకన్యలు చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి ఎందరో చిన్నారి అనాథలను, వివిధ కళలలో ప్రావీణ్యం ఉన్న యువకులను, ఇంటింటికి తిరిగి పాచిపని చేయు వారిని, పిల్లల లాలన లేని తల్లిదండ్రులను, తీవ్రము గా జబ్బుపడినవారిని, తల్లిదండ్రుల పాలన లేక తిరుగుబోతులైన వారిని ప్రేమతో "మంచి బాలలు" అనే ముద్దు పేరుతో ఈ సంస్థలో చేర్చి వారిని ఆదరించి ఈ యుద్ధకాల విపత్తులనుండి వారిని ఆదుకునేవారు. ప్రజలు ఈ సంస్థని "నోవా ఓడ" అనే పిలిచేవారు. ఇక్కడికి వచ్చే బాధ నిండిన ప్రతి మనిషిలోనూ ఆ దేవదేవుడు ఏసుప్రభువునే వీరు చూసేవారు కానీ అందరినీ ఆదుకోవడం కష్టం. ఎంత మందిని ఆదుకుంటావు" అని అందరూ ఆశ్చర్యపడేవారు, ప్రశ్నించేవారు, తన పద్ధతిమార్చు కోమని కొందరు వేడుకొనేవారు. ఈ కారణం వల్లనే వీరి సభను పాపుగారు గుర్తించడంలో ఆలస్యం అయ్యింది.



వృద్ధులకు ఆలనాపాలన చూస్తున్న గ్వనెల్లియన్ సహోదరులు.



కోమోలో మొట్టమొదటి సేవాగృహం.
COMO

కానీ కాలక్రమంలో అవధులు లేని హద్దులు లేని వివక్షతల్లేని ప్రేమ, దయా కార్యక్రమాలలోనీ నిజాయితీని, ఆర్థతను ప్రజలు ప్రపంచవ్యాప్తంగా, అప్రతిహతంగా అందరూ గుర్తించి గౌరవించారు. ఏదో కొందరి వ్యతిరేకత ఆయన్ని ఆపలేకపోయింది. ఆనాటి యుద్ధకాలములో విపత్కర పరిస్థితులను బట్టి ఈ అనంతమైన ప్రేమ, సేవా కార్యక్రమాలు అవసరం అని వీరి ప్రగాఢ అభిప్రాయం మారదు అంతే.



"పెరగ్వాయ్"లో గ్వనెలియన్ మఠకన్యల సేవా కార్యక్రమాలు.
*PARAGUAY*

లోంబాడి లోయలలో ప్రజలు పేదరికంలో మగ్గిపోతున్నారు. పిల్లలకు సరైన తిండిలేదు. పెద్దలకు ఆదరణలేదు. ఆరోగ్యంలేదు. విద్యలేదు. మౌలిక సదుపాయాలు లేవు. మతంలేదు, అదుపులులేవు. నీతినియమాలులేవు. సరైన క్రైస్తవ నడిపింపులేదు. వికలాంగులకు సరైన ఆదరణలేదు, రోడ్లే వీరికిగతి. 1883లో, అనగా ఫా॥ గ్వనెల్లా గారు కోమోకి రాక 3 సం॥రాల ముందు, కోమోలో మానసిక రోగుల ఆశ్రమం ఉండేది.

బాధితులకు వైద్యసదుపాయాలు ఇచట ఉండేవి. కానీ మానసికవైద్యం అంతగా అభివృద్ధి చెందలేదు



"మెనాజ్జో" లో ఫా. గ్వనెల్ల గారు సమాన్య ప్రజానీకంతో.
*MENAGGIO*

ఈ ఆశ్రయంలో అందరినీ చేర్చుకునేవారు. పూర్తిగా మతిస్థిమితం సమాజానికి అపాయకరంగా మారినవారు, వృద్ధాప్యంతో జ్ఞాపకశక్తి కోల్పోయినవారు, మాటకోల్పోయినవారు ఇలా ఎవరినైనా చేర్చుకొనేవారు. మూర్ఛవ్యాధి గ్రస్తులు, తల్లిదండ్రులను కోల్పోయిన అనాథలు కూడా ఈ మానసిక వైద్యశాలలోనే ఉండేవారు. ఏ తేడాఉండేది కాదు. ఆ రోజులో ఈ మూర్ఛవ్యాధి ఎక్కువగా ఉండేది. ఆ రోజుల్లో ఎలాంటి వ్యాధితో నైనా



"మిలాన్"లో ఫా. గ్వనెల్లా, *1908.*
*MILAN*

బాధపడే వారిని ఆ ఇంటివారు వదిలించు కోడానికి ఈ ఆశ్రమంలో చేర్చేవారు. ఇంటిలో తల్లిదండ్రుల ప్రేమాప్యాయతల మధ్య పెరగాల్సిన పిల్లలను కూడా ఇలా పంపి వారికి అన్యాయం చేస్తుండేవారు. 1910లో గ్వనెల్లా గారు ఈ ఆశ్రమంలో పూర్తిగా




"కోమో" లో దైవకటాక్ష నిలయం. *COMO*

మతిస్థిమితం కోల్పోయిన వారిని మాత్రమే ఉంచి మిగిలిన వారిని గౌరవంగా బ్రతికేందుకు 'కాసా'లోని వేరొక హాస్టల్‌కు మార్చారు. వారు ఇక్కడ సొంత ఇంటిలో ఉన్నట్టుగా మానసిక వైద్యశాలలో ఉండే బంధనాలు లేకుండా స్వతంత్రంగా ఉండి, స్వతంత్రంగా ఎదిగే అవకాశం కల్పించారు వారిలో వారిపై వారికి విశ్వాసం పెంచారు.

## ఫలించిన నిరీక్షణ

కోమోలో వీరి సేవలు మొదలుపెట్టిన అనతి కాలంలోనే 1889లో వీరి 'సర్వెంట్స్ ఆఫ్ చారిటీ' సభలోనికి యువతీయువకులను ఆహ్వానించి ఈ సభను బలపరిచారు. గ్వునెల్లా గారు బైబిల్‌లో ప్రబోధించిన 'విధేయత' అను సూత్రానికి మారుపేరు అని చెప్పవచ్చు. కొడుకుగా ఉండుటం కన్నా సేవకుడుగా ఉండటం తక్కువ అని నమ్మి వీరి సభపేరును 'సన్స్ ఆఫ్ చారిటీ' అనే పేరు నుంచి సన్స్ ఆఫ్ "సెక్రెడ్ హర్ట్" అని పిలిచి, తరువాత "సర్వెంట్స్ ఆఫ్ చారిటీ"గా మార్చి వారి సభ సభ్యులకు నిజమైన సేవకులుగా ఉండాలని ఉదాహరణగా నిలిచారు.

కొమో వచ్చినప్పటినుండి వీరికి పుస్తకాలు వ్రాయడానికి సమం కుదిరేదికాదు. వీరి సభ



"బ్రెజిల్" లో గ్వునెలియన్ మఠకన్యల సేవలు.
*BRAZIL*

సభ్యులను ఆధ్యాత్మికంగా బలపరిచేందుకే సమయమంతా కేటాయించేవారు. వీరి సభకు పాపుగారి అనుమతి కోసం ఎంతగానో ప్రయత్నించి వీరి మరణానంతరం 1908 సెప్టెంబర్ 27న "డాటర్స్ ఆఫ్ సెయింట్ మేరీ ఆఫ్ ప్రావిడెన్స్" గుర్తింపు పొందింది. సర్వెంట్స్ ఆఫ్ చారిటీ కూడా మే 20, 1917లో గుర్తింపు పొందింది - కానీ వీటికి పూర్తి గుర్తింపు జూలై 16, 1935న వచ్చింది.

వీరి సభకు గుర్తింపుకోసం ప్రయత్నం చేస్తున్న క్రమంలో ఎందరో వ్యక్తులతో ఆయనకు పరిచయం అయింది, కొందరు వీరి ఆశయాలు నచ్చినవారు, కొందరు వీరి ఆశయాలను వ్యతిరేకించినవారు, అవహేళన చేసినవారూ కూడా ఉన్నారు. కొందరు వీరి సభను తొక్కెయ్యాలని చూసిన వారూ ఉన్నారు. వీరి రెండు సభలకు ఒకే ఎకౌంట్ చూపించడం కూడా వాటికన్ కార్యాలయం తప్పుపట్టింది కానీ వీరు, "మేమంతా ఒకే కుటుంబం" అని వాదిస్తారు - సేవ అవసరం, సేవ విదానం బట్టి పేరు మారినా,



"కొలంబియా"లో గ్వనెలియన్ గురువుల సేవా కార్యక్రమాలు.
*COLOMBIA*

వీరందరూ ఒకే కుటుంబం. "నేను దేవుడికి లెక్క చెప్పాలి" అనేది నమ్మేవారు.

ఈ గుర్తింపు క్రమంలో వీరు ఎంతో శ్రమించాల్సి వచ్చినా, ఎప్పుడూ సహనం, మనసు కోల్పోలేదు. "ఇది దైవ కార్యం - దేవుడే చేస్తాడు" అని నమ్మేవారు. ఈ ఎన్నో అవహేళనలను, అవమానాలను, వ్యతిరేకతను,..... ఎంతో సహనంతో ఎదుర్కొన్నారు. అని క్లాడియో బెన్‌డెత్తి వాటికన్ కార్యాలయ అధికారి అన్నారు. ఆయన దేవునిపై ఉన్న విశ్వాసం - మొక్కబోనిది, చెదరనిది, ఎవరూ తీయలేనిది. దైవ కటాక్షమాతమీదఉన్నవిశ్వాసం అంచంచలమైనది. ఎవ్వరినిఏనాడునిందించలేదు. నిరాశపడలేదు అటువంటి విశ్వాసిని నేను చూడలేదు" అని సాక్ష్యం ఇచ్చారు.



*1912-1913లో*
గ్వనెల్లాగారు
అమెరికాలో.
*U. S. A*

# రోమ్‌లో ధన్యజీవి గ్వనెల్లాగారి సేవలు



మరణావస్తలో ఉన్న ఫా. అజిత్ గారికి సేవలు అందిస్తున్న గ్వనెల్లియన్ కన్యాస్త్రీలు.
*ELURU*

గ్వనెల్లా గారికి 'రోమ్' అంటే ప్రత్యుకమైన గౌరవం, ఆకర్షణ ఉండేవి. క్రైస్తవ మత పుట్టినిల్లు గాను, పాపుగారి ఉనికి ఈ ప్రత్యేకతను తెచ్చి పెట్టాయని వీరంటారు.

వీరు రోమ్ గురించి వ్రాస్తూ రోమ్‌లోని ప్రతి వీధిని దర్శించాలి అంటారు "ఎందుకంటే రోమ్‌లో ప్రతివీధి వేదసాక్షుల రక్తంతో తడిచినవే, ప్రతివీధి పునీతుల పాదస్పర్శతో పునీతమైనవే, రోమ్ ఒక పుణ్యక్షేత్రం ప్రతివీధి దానిలో భాగం. ఇక్కడే క్రైస్తవ మతం పుట్టింది, పెరిగింది ప్రపంచానికి భక్తిని పంచింది. ఎందరో పోప్‌లు ఇక్కడి నుండి ప్రపంచం లోనే చరిత్రకెక్కారు" వీరికి రోమ్-క్రైస్తవ మతం - మరియు పోప్‌గారు ఈ మూడు ఒక్కటే ఈ మూడింటి సమ్మేళనమే ఆధ్యాత్మికబీజం. మతం ఇక్కడే పుట్టింది, భక్తి ఇక్కడే పుట్టింది వీరి దృష్టిలో



రోమ్‌లో పునీత పేతురుగారి ప్రధనా దేవాలయం.
*ROME*



రోమ్‌లో
ఫా. గ్వునెల్లా
గారు నిర్మించిన
దేవాలయాలలో
ఒకటి.
*ROME*

'క్రైస్తవ మతం' యేసుప్రభుని 'వధువు' వీరి బంధం 'ప్రేమ–సేవ' ఈ ప్రేమ బంధంనుండే క్రైస్తవమతం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొనే శక్తిని పొందింది' క్రైస్తవమతం ఆ దేవదేవుడు స్థాపించాడు, ఆయనే కాపాడుతాడు అని ఆయన ప్రగాఢ నమ్మకం.

వారు వ్రాసిన పుస్తకాలలో రోమ్ గూర్చిన ప్రస్తావన ఎన్నోసార్లు వస్తుంది. రోమ్ నగరాన్ని వీరు 1888లో మొదటిసారిగా దర్శించారు అప్పటి నుండి రోమ్‌కు ఎన్నోసార్లు తిరిగి వెళ్ళడం జరిగింది. ఇక్కడ వీరి సంస్థను స్థాపించాలనే కోరిక బలంగా ఉండేది.



రోమ్ *1914*లో
ఫా. గ్వునెల్లా
మరియు
ఫా. ఓరియోనె.
*ROME*

1908 రోమ్‌లో
ప్రధమ గ్వనెల్లా
మతకన్యల నివాసం.
*CASA PIO X*



20 యేళ్ల తన సేవకు కృషిని రోమ్‌లోని సంస్థ ప్రతిబింబించాలని వీరి ఆశ. "రోమ్‌లో పరిశుద్ధ పాపుగారి కనుసన్నలలో ఏ సేవాకార్యక్రమమైనా విజయవంతం అవుతుందని వీరి ప్రగాఢ నమ్మకం.

చివరకు 1903లో మోంటిమారియో కాలనీని రోమ్‌నగరంలో స్థాపించి వీరి కోరిక నెరవేర్చుకున్నారు. ఒకప్పుడు రాచరికపు సౌభాగ్యాన్ని చవిచూసిన ఈ జిల్లా తరువాత శిధిలాలుగా మిగిలి, యుద్ధాలతో మగ్గి పేదరికానికి చిహ్నంగా మారింది. ఈ ప్రాంతాన్ని వీరు తరచూ

"రోమ్" లో
పయస్ X
నివాసము.
*ROME*





"రోమ్"లో గ్వనెల్లా మఠకన్యల మరియు ఇతర మఠ వాసులతో. *ROMANIA*

దర్శిస్తూ గమనించేవారు. ఈ పేదరికాన్ని తట్టుకోలేని కొన్ని సభలు వేరే స్థలానికిమారడం గమనించదగ్గ విషయం అయినా వీరి సభ సేవలందిస్తూనే ఉంది.

డాన్ ఓరియోనె గారితో వీరికి ఎంతో ఆధ్యాత్మిక బంధం ఉండేది. డాన్ ఓరియోనె గారితో వీరి ఆలోచనలను పంచుకునే వారు. అన్ని సభలు ఏకంకావాలని, అందరూ కలిసి ఒకరినొకరు బలపరచుకోవాలని, అలా మతానికి ఇంకా బలాన్ని చేకూర్చవచ్చని ఈయన భావన. మోంటిమోరియో తరువాత రోమ్ మున్సిపాలిటి నుండి తిరిగి పొందిన ఒక ప్రాంతంలో అనగా సన్ పంక్రాచియో'లో కార్మెలైట్ సభ కాన్వెంట్‌ను ఏర్పాటు చేసారు.

ఈ పేదరికాన్ని నిర్మూలించడానికి వీరు ఎన్నో ప్రయత్నాలు చేశారు. కొన్ని కచ్చాఇళ్ళల్లోకి పేదపిల్లలను పోగుచేసి వారికి కనీసవసతలు కల్పించారు వీరి మఠకన్యలు, వీరి సభ గురువులు.

*1913లో* ఫా. గ్వనెల్లా.






1912లో వీరి కోసం ఒక చిన్న చెక్కతో నిర్మించిన బసిలికా ప్రారంభించారు. వ్రాజానంతరం గురువులు ప్రజలతో కలసి జీవించటం ద్వారా ఎన్నో సామాజిక గాయాలను ప్రజల నుండి దూరం చెయ్యొచ్చు అని వీరి నమ్మకం. అలాగే గురువులు జీవించే వారు ఎంత పేదలైనా, దరిద్రులైనా వీరు ఆదరించే వారు "అతి పేదవాడు, అతిదరిద్రుడే దేవుని దృష్టిలో మొదటివాడు, వారికి కల్పించడం మన అదృష్టం" అనేవారు "మానవసేవే మాధవసేవ" అనేవారు.

రోమ్‌లో త్రియోన్ ఫాలె పునీత జోజప్ప గారి బృహత్ దేవాలయం. *ROME*



గ్వునెల్లా మరణాన్ని గూర్చి ఈ విధంగా వర్ణించారు " అస్తమించే సూర్యుడు అందంగా ఉంటాడు. మరణావస్థలో మనిషి నిర్జీవంగా ఉంటాడు."

# అనాథలు, అభాగ్యులకు మనం సేవకులం

"అనాథలను, అభాగ్యులను నా నామమున మీరు ఆదుకోండి – నేను మిమ్ము దీవిస్తాను" అను బైబిల్ వాక్యానుసారంగా గ్వనెల్లా గారు పేదవారితో, దరిద్రులతో, అభాగ్యులతో అనాథలను సేవించడం మాత్రమే కాకుండా వారితో సహజీవనం చేయడం వీరు తన బాధ్యతగా భావించేవారు. వీరి సేవ అనంతంగా వ్యాపించింది. మంచి సమరయుడు, కాని వాడు మంచి క్రైస్తవుడు కాలేడని వీరి భావన. మంచి సమరియుడు వీరికి ఉద్దీపనం ఆయన చేసిన ప్రతి సేవాకార్యక్రమానికి ఈ కథ ఆదర్శం. యోహాను 5:7లో సిలోయం కొనేరు వద్ద పక్షవాత రోగి పలికిన మాట "నా కంటు ఎవ్వరు లేరు". అనే మాట ఈ సేవా కార్యక్రమానికి ఆయనను స్ఫురింపచేసింది.


1913లో వీరి సభను అమెరికాకు కూడా వ్యాపింపచేశారు. ఈ ప్రపంచం అంతా మన భూమి గ్వనెల్లా గారి మఠకన్యలు, గురువులు ఈ రోజు ప్రపంచమంతా ఉన్నారు. వీరు ఎంత సేవ చేసినా ఎంతమంది వీరి సేవను మెచ్చినా వీరు మాత్రం చాలా సౌమ్యంగా, చాలాదీనంగా, ఎంతోసాదాగా జీవించేవారు.



"మెక్సికో" లో గ్వనెలియన్ మఠకన్యల సేవలు.
*MEXICO*



"రొట్టెను – ప్రభువును" పంచుతున్న గ్వనెల్లియన్ గురువు.



మానసిక
వికలాంగులకు
సహాయం చేస్తున్న
కన్యాస్త్రీ.

మానవజాతి సమస్తం దేవుని రూపంలో సృష్టించబడింది. అందువలన ఏ వ్యక్తి తన భౌతిక, మానసిక రుగ్మతలవల్ల గౌరవాన్ని కోల్పోకూడదు. ప్రతి మనిషి, తెలివైనవాడైన కాకపోయినా దేవుని ప్రతిరూపం, కాబట్టి మనం ప్రతి మనిషికి సేవచేయడం వారిలో దేవుని చూడడం మన విధి అని వీరి సభసభ్యులకు చెప్పేవారు. ఈ సమాజం లోని ప్రతి ఒక్కరిలో మన సోదరీ సోదరులను చూసుకుని ఆనందించాలి, వారిని ఆనందంగా ఉంచాలి. ఏ ఒక్కరికి ఏ లోపం వలన అగౌరవం కలిగినా వారిని మనం ఎంతో ప్రియంగా చూసు కోవాలి. బాధలలో ఉన్నవారిని వీరు త్వరగా గుర్తించగలరు. సేవనందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండి తనను తాను సేవకునిగా మలుచు కున్నారు. దీనజనోద్ధరణకు జీవితాన్ని అంకితం చేశారు. తన సభ తలుపు తట్టినవారిని ఎవరికి సహాయం చేయకుండా పంపలేదు మరి వీరికి ధనసహాయము దేవుడే అనుగ్రహించేవాడు.



"కాంగో" లో
గ్వనెలియన్
గురువుల
సేవా
కార్యక్రమాలు.
*CONGO*

## నిష్క్రమణ

1915 అక్టోబర్ 24న (73 యేళ్ల వయస్సులో) వీరు తుదిశ్వాస వదిలేవరకు సేవ చేస్తూనే ఉన్నారు. వీరి తదనంతరం సేవ కొనసాగుతూనే ఉంది. వీరి పవిత్రదేహాన్ని కోమోవోని పవిత్ర తిరుహృదయ మహాదేవాలయంలో పొందు పరిచారు. పరిశుద్ధ పోప్ పాల్-VI గారు వీరిని 1964లో అక్టోబర్ 25న (ధన్యజీవి) చేశారు. 16వ భక్తినాధ (బెనడిక్ట్-16) పాపు గారు అక్టోబరు 23, 2011 తేదీన ఈ ధన్యజీవి గ్వునెల్లా గారిని పునీత గ్వునెల్లాగా వివిధ దేశ కార్డినల్స్, బిషప్‌లు, గురువులు, మతకన్యలు, క్రైస్తవ సన్యాసినులు, అధికారులు, అనధికారులు మరియు అశేష ప్రజానీకం మధ్య పునీత పేతురు గారి ప్రధాన దేవాలయ ఆవరణలో పునీతునిగా అందిస్తున్నారు.




*"కోమో" అక్టోబరు 1915 లో ఫా. గ్వునెల్లా గారి బహిరంగ భూస్థాపిత కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు. COMO*

"వారి పవిత్రతకు మూలం దేవునిపై వారికున్న అపారమైన నమ్మకం, అలాగే వారి జీవితంలో దేవుడు అనుగ్రహించాడు వీరు దానిని సేవ రూపంగా మనకు చూపించారు". బాధలలో ఉన్న వారికి ఆ బాధలను తొలగించి వారికి కావాల్సినవి ఇచ్చే తండ్రిలాగా ఉండడం మాత్రమే కాకుండా వారితో సహజీవనం చేస్తూ వారి గుండెలోతుల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకుని వారిలో "మాకోసం గ్వునెల్లా గారు ఉన్నారు" అనే భావనను వారిలో కలిగించి వారికి మనోధైర్యాన్నిచ్చి కష్టాన్ని వారే ఎదుర్కొనేలా మానసిక స్థైర్యాన్ని వారిలో పెంచిన మహావ్యక్తి గ్వునెల్లా.

వారిని ఆదర్శంగా తీసుకుని మనం కష్టాల్లో ఉన్న మన సహోదరి సోదరుల కోసం ఏదో ఒకటి, ఎంతో కొంత సేవచేసి వారికి చేయూతనిచ్చే సౌశీల్యాన్ని పెంచుకోవాలని మా సభవాంఛ. పునీత గ్వునెల్లా గారి ప్రార్థన ఆశీర్వాదములతో.



"కోమో" లో
ఫా. గ్వునెల్లా గారి
పార్థివ దేహం.
*COMO*



పాండి, కడలూరు నందు అగ్రపీఠాధిపతి మరియు గ్వనెల్లా సభ ప్రముఖులుతో
భారతదేశమందు గ్వనెల్లా సభలో ప్రప్రధముగా గురుశిక్షణ పొంది
గురువుగా అభిషేకింపబడుతున్న నూతన గురువులు



DSMP - కన్యకల సభ, శ్రీసభచే అమోదింపబడి శత వసంతాల వేడుకలో
పాల్గోన్న కార్డినల్-ట్రీసీసియో బెర్తోనా వాటికన్ కార్యాలయ ముఖ్య
ప్రధానాధికారి





ఆంధ్రప్రదేశ్ నందు గ్వనెల్లా సభ ప్రధాన అధిపతిరాలు
ఆంధ్రప్రదేశ్‌లో వట్లూరుకు విచ్చేసిన ప్రధానాధికారులు





భారతవనిలో గ్వనెల్లా సభలో ప్రప్రథమ వేదసాక్షులుగా జీవించి, మరణించిన పూజ్యగురువులు దోమినికో సచినారియో మరియు పూజ్య మఠకన్య ఎరీనా



ఆంధ్రవనిలో గ్వనెల్లా సభ
ప్రథమ కుసుమం ఫా. పిల్లెం. జోసఫ్ పీటర్ SDC



ఆంధ్రవనిలో DSMP సభకు చెందిన
ప్రథమ మఠకన్య పూజ్య సిస్టర్ ఉషారాణి (కుడిచివర)



ఆంధ్రప్రదేశ్‌లోని తొలి గ్వునెల్లియన్ మఠవాసులు



కొప్పాక గ్రామములో గురు విద్యార్థుల కోసం ఏర్పరిచిన నూతన
“గ్వునెల్లా శిక్షణా నిలయం”



“డాటర్స్ ఆఫ్ సెయింట్ మేరి ఆఫ్ ప్రావిడెన్స్” సభ ప్రధమ సేవకురాలు (Mother General)
తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ వచ్చిన సందర్భములో స్వాగతం పలుకుతున్న–రెవ.సిస్టర్.ఇన్నాసమ్మ



గ్వనెల్లా సభ మఠవాసుల పూజ్య ఏలూరు పీఠాధిపతులు
ములగాడ జాన్ మునివర్యులు





ఆర్థ్రావనిలో ఏలూరు పీఠంలో గ్వనెల్లా సభ
ప్రధమ సేవా నిలయం



ఆంధ్రప్రదేశ్‌లో తిరుసభ ఆశీర్వాదాలతో గ్వునెల్లా గారి
సేవాకార్యక్రమములు విశ్వాస బోధ, సాంఘీక సేవా మరియు
సాంస్కృతిక కార్యక్రమములు - అభివృద్ధి పథంలో

# విషయసూచిక


పరిచయం ........................................ 3

1842లో ........................................ 6

గ్వనెల్లా గారి తల్లిదండ్రులు ........................... 10

గురుత్వమునకు దైవ పిలుపు ........................ 15

కొండల్లో లోయల్లో వేద ప్రచారకుడుగా .......... 20

డాన్ బోస్కో గారి సహచర్యల్లో గ్వనెల్లా గారు .... 25

వీరి నివాస స్థలం ...................................... 29

వీరి సేవకు అంకురార్పణం ........................... 32

దయాగుణ సంపన్నుడు ............................... 37

ఫలించిన నిరీక్షణ ...................................... 41

రోమ్‌లో ధన్యజీవి గ్వనెల్లా గారి సేవలు .......... 44

అనాధులు, అభాగ్యులకు మనం సేవకులం ...... 49

నిష్క్రమణ ................................................ 51



**For Information:**

***Daughters of St. Mary of Providence***
*Vianny Home, Bishop House,*
*Xavier Nagar, Eluru - 534 007*
*West Godavari District, A.P.,India*
*Ph: 08812 -241179*
*e-mail : dsmpblor@gmail.com*

***SERVANTS OF CHARITY***
*Guanella Karunalaya*
*Vatluru, Eluru - 534 007*
*West Godavari District, A.P.,India*
*Ph: 08812 -244474*
*e-mail : gkvatluru@gmail.com*